Truth of News
# సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

## వైభవంగా ముగిసిన శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు






సంపుటి: 01 | సంచిక : 18 | ప్రచురణ : చిత్తూరు | గురువారం 12 జూన్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

- కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన
- విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి
- విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం

**అమరావతి -సూర్యవాస్తవం, జూన్ 11 :**

విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలో శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణాలు ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ అంశాలపై ఆయన ఎయిర్‌పోర్టు అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం వంటి అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్‌లు, ప్రయాణికుల లాంజ్‌లు వంటి ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపోదించాల్సిందిగా సీఎం చెప్పారు.



రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టుపై పని చేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని, దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తయితే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల నుంచి 40 శాతం మేర కార్యకలాపాలు పెరిగాయని వివరించారు.

విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటి పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు.

# నేడు 'తల్లికి వందనం'

- కొత్త విద్యా సంవత్సరం వేళ 'తల్లికి వందనం' పథకానికి సీఎం ఆమోదం
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి సందర్భంగా ఈ పథకం అమలు
- చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి
- 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లు జమ
- సూపర్ సిక్స్ హామీల్లో మరొకటి నెరవేరిందని మంత్రి లోకేశ్ వెల్లడి
- ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 11 :**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ విద్యార్థుల తల్లులకు శుభవార్త అందించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకం అమలుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. వీరి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం మొత్తం రూ. 8745 కోట్లు జమ చేయనుంది. ఒకటో తరగతిలో కొత్తగా

- మిగతా 2లో..

# మరో 2 రోజులు భారీ వర్షాలు



- మిగతా 2లో..

# పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతుల ఆత్మహత్యలు

- రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు
- తమ పాలనలో రైతు రాజ్యం నడిచిందని, రైతులకు స్వర్ణయుగమని వ్యాఖ్య
- పొగాకు రైతులకు ధర తగ్గడం, కొనుగోళ్లు లేకపోవడంతో తీవ్ర నష్టమని ఆరోపణ
- రైతులను వెంటనే ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరిక

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 11 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూటమి ప్రభుత్వం వారిని పట్టించుకునే స్థితిలో లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్య తలు చేపట్టడం అన్నదాతలకు శాపంగా పరిణ మించిందని ఆయన అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా పొదిలిలోని పొగాకు బోర్డు



కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, వారి సమస్యలను పట్టించుకునేవారే కరువయ్యారని జగన్ విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందని, ప్రకాశం జిల్లాలోని పర్చూరు, కొండెపి ప్రాంతాల్లో ఇటీవలే ఇద్దరు రైతులు తనువు చాలించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సిన దయనీయ

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



# మరో 2 రోజులు భారీ వర్షాలు

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 11**

ఈశాన్య రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌ల మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని, దీని ప్రభావంతో మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగిలిన జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడే అవ కాశం ఉందని వెల్లడించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో శుక్ర వారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. అనంతపురం, వైఎస్ఆర్ కడప, అన్న మయ్య, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాం తాల్లో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్త రు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

# ఆర్‌ఎస్‌ఎస్టీఎఫ్ ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

## - ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్



**తిరుపతి - సూర్యవాస్తవం, జూన్ 11:** ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన అజిత్ బాబు ఎలియాస్ అజిత్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత ఐదేళ్లుగా 10కంటే ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అజిత్ బాబు ఎలియాస్ అజిత్ (22)పై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు, అతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

# విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

(మొదటిపేజీ తరువాయి

ట్రూజెట్ సంస్థ విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందన్నారు.

విజయవాడ- సింగపూర్, తిరుపతి - మస్కట్‌ల మధ్య కూడా త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని కేంద్ర మంత్రి వివరించారు. సెప్టెంబరు తర్వాత సీ ప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయన్నారు. ఖతార్ ఏవియేషన్ ఫండ్ భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఆసక్తి చూపుతోందని తెలిపారు.

# నేడు 'తల్లికి వందనం'

(మొదటిపేజీ తరువాయి

అడ్మిషన్ పొందే చిన్నారులతో పాటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తు చేశారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగా డీఎస్సీ ప్రకటన, దీపం-2 పథకాల అమలు దిశగా చర్యలు తీసుకున్నామని, తాజాగా 'తల్లికి వందనం' పథకం అమలుతో మరో ముఖ్యమైన హామీని నిలబెట్టుకున్నామని లోకేశ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ పథకానికి పచ్చజెండా ఊపడం సంతోషకరమని ఆయన అన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్: వైఎస్ షర్మిల



**కర్నూలు - సూర్యవాస్తవం, జూన్ 11:** ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శిం చారు. ఎప్పుడు అమలు చేస్తారో సిఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. గతంలో బిజెపికి జగన్ మోహన్‌రెడ్డి దత్తపుత్రుడిగా ఉన్నారని, ఇప్పుడు చంద్రబాబు, పవన్ మద్దతునిస్తు న్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి చూస్తోందని, అంబేద్కర్‌ను అవమానిస్తోందని, అయినా ఆ పార్టీకే రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలూ మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. చంద్రబాబు పాలన సంవత్సరం పూర్తి చేసుకున్నా హామీలు అమలు చేయలేదన్నారు. అన్నదాతా సుఖీభవ, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ అని చెప్పి ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారన్నారు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారని, ఒక్క మహిళనైనా మహిళా శక్తిగా మార్చారా? అని ప్రశ్నించారు. కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పి ఈ ఏడాదిలోనే రెండుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. రూ.17వేల కోట్ల భారం జనం నెత్తిన మోపారని విమర్శించారు.

# గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్టులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధిలో స్పష్టమైన మార్పు**

వైసీపీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఖండిస్తూ, "సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దీపం గ్యాస్ పథకం కింద కోటి మందికి మొదటి విడతలో, 92.50 లక్షల మందికి రెండో విడతలో లబ్ధి చేకూర్చాం. రైతుల నుంచి రబీలో 8,300 కోట్లు, ఖరీఫ్‌లో 3,800 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. గత ప్రభుత్వం కేవలం 1,650 కోట్లతోనే కొనుగోలు చేసింది. పారదర్శకంగా, టెక్నాలజీని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా సన్నకారు రైతులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నాం," అని మనోహర్ పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనలో పౌరసరఫరాల శాఖలో 15 వేల కోట్ల రుణాలుంటే, వైసీపీ ఐదేళ్లలో దాన్ని 41,150 కోట్లకు పెం చిందని, ఇప్పుడు తమ శాఖ బ్యాంకులనుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**కేంద్ర సహకారం, పవన్ కళ్యాణ్ పాత్ర**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి నూటికి నూరు శాతం అండగా నిలుస్తోందని మంత్రి మనోహర్ తెలిపారు. "అమరావతి, పోలవరం విషయాల్లో కేంద్రం పూర్తి సహాయం అందిస్తోంది. ఇప్పుడు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోంది," అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలసీ రూపకల్పనలో, ఎన్నికల వాగ్దానాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. "కూటమిలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదని, ముఖ్యమంత్రి చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని పవన్ కళ్యాణ్ గారు మాకు ఎప్పుడూ సూచిస్తుంటారు. కూటమిలో జనసేన పార్టీకి అందరికన్నా ఎక్కువ బాధ్యత ఉంది, ఎందుకంటే మూడు పార్టీలు కలిసి రాష్ట్రానికి మంచి చేయాలన్నదే మా ఆకాంక్ష," అని మనోహర్ ఉద్ఘాటించారు.

**పౌరసరఫరాల శాఖలో సంస్కరణలు**

పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. "కష్టపడి పండించిన రైతుకు ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే 12,800 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది ఒక అద్భుతమైన మార్పు. రేపటి నుంచి మధ్యాహ్న భోజన పథకం ద్వారా రాష్ట్రంలోని 41,000 ప్రభుత్వ పాఠశాలలు, 3,900 సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు సన్న బియ్యాన్ని 25 కిలోల ప్యాకెట్లలో క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నాం. పాఠశాల విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టాం," అని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికీ రేషన్ విధానం విఫలమైందని, 9,260 వ్యాన్లు కొనుగోలు చేసి 1,650 కోట్ల ఆర్థిక నష్టం కలిగించారని ఆరోపించారు. తాము ఇప్పుడు 29,760 ఫెయిర్ ప్రైస్ షాపులను బలోపేతం చేసి, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు (15.74 లక్షల కుటుంబాలకు) నేరుగా ఇంటికే సరుకులు అందిస్తున్నామని, ఇప్పటికే 78% డెలివరీలు పూర్తయ్యాయని చెప్పారు.

**జనసేన భవిష్యత్ కార్యాచరణ**

తొలి ఏడాది ప్రభుత్వంపై దృష్టి సారించామని, రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామ, వార్డు స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామన్నారు.

"రాజకీయాల్లోకి కొత్త తరాన్ని తీసుకురావాలన్నది పవన్ కళ్యాణ్ గారి లక్ష్యం. యువతకు అవకాశాలు కల్పించి, రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాం," అని మనోహర్ భరోసా ఇచ్చారు. మొదటి ఏడాది ఊహించిన దానికన్నా ఎక్కువ ఆర్థిక, పరిపాలనా పరమైన ఇబ్బందులు ఎదురైనప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి పూర్తిస్థాయిలో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలకు మేలు చేయడమే తమ అంతిమ లక్ష్యమని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు.

# పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతుల ఆత్మహత్యలు

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితుల్లో రైతులున్నారని ఆయన ఆరోపించారు.

**మాది రైతు రాజ్యం, ఇది దళారీల రాజ్యం**

తమ ప్రభుత్వ హయాంలో రైతు రాజ్యం నడిచిందని, అది రైతులకు స్వర్ణయుగమని జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందించామని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతు భరోసా సాయం అందడం లేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయలతో పాటు మరో ఇరవై వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, కానీ గత ఏడాది ఆ ఇరవై వేల రూపాయలను ఎగ్గొట్టారని ఆరోపించారు. "మోదీ తన వాటా ఇచ్చారు, చంద్రబాబు మాత్రం ఎగనామం పెట్టారు" అని ఆయన అన్నారు. తమ హయాంలో ప్రతి రైతుకు కనీస మద్దతు ధర కల్పించామని, అదనంగా పది వేల రూపాయల వరకు అందించామని తెలిపారు. పారదర్శకంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేశామని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) రైతులకు వెన్నెముకగా నిలిచాయని వివరించారు. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, మార్కెట్‌లో పోటీ పెంచి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశామన్నారు. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా, రాష్ట్రం తరఫున అనేక పంటలకు కనీస మద్దతు ధర కల్పించామని, ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ఐదెకరాల మిర్చి రైతులకు నాలుగు లక్షల రూపాయల పరిహారం అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు.

**కూటమి పాలనలో అంతా అధ్వానం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బీమా పథకాన్ని ఎత్తివేశారని జగన్ ఆరోపించారు. దళారుల ప్రమేయం లేకుండా ఇప్పుడు పంటలు అమ్ముకునే పరిస్థితి లేదని, ఈ-క్రాప్ వ్యవస్థను నీరుగార్చారని విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీని గాలికొదిలేశారని, కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు రైతుల కష్టాలను ప్రస్తావిస్తూ, 2023-24లో కిలో పొగాకు 366 రూపాయలకు అమ్ముడుపోగా, ఇప్పుడు 240 రూపాయలు కూడా రావడం లేదని అన్నారు. గతంలో క్వింటాల్ పొగాకు 24 వేల రూపాయలకు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడని తెలిపారు. 220 మిలియన్ టన్నుల పొగాకును సేకరించాల్సి ఉండగా, కేవలం 40 మిలియన్ టన్నులనే సేకరించారని, నాణ్యమైన హైగ్రేడ్ పొగాకుకు కూడా గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆరోపించారు.

పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు 80 వేల రూపాయల వరకు నష్టపోతున్నారని వివరించారు. తమ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి మార్కెట్‌లో పోటీ పెంచామని, ఇప్పుడెందుకు ఆ పని చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మార్క్‌ఫెడ్ ఎందుకు వేలంలో పాల్గొనడం లేదని, చంద్రబాబుకు, దళారులకు మధ్య ఉన్న సంబంధాల వల్లే రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు.

**ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలే**

చంద్రబాబు పాలనలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి నెలకొందని జగన్ విమర్శించారు. పొగాకు వేసుకోమని చెప్పి ఇప్పుడు రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

## - మంత్రి లోకేశ్ సమక్షంలో సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీఎస్ఎస్ డీసీ అవగాహన ఒప్పందం
## - యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి సహకారం
## - ఒప్పందంలో భాగంగా ఐ-కేర్, ఐ-కేఫ్ సెంటర్స్ ఏర్పాటు

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 11 :**



యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ సైయెంట్, ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యామండలి)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ప్రధానంగా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించను న్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేథోసంపత్తి సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించనున్నారు.

ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలలో నైపుణ్యాలు, సామర్థ్య పెంపునకు కృషిచేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడుదారుల మధ్య సహకారాన్ని పెంపొందించనున్నారు.

**ఐ-కేర్, ఐ-కేఫ్ సెంటర్స్ ఏర్పాటు**

ఈ ఒప్పందంలో భాగంగా ఐ-కేర్, ఐ-కేఫ్ కేంద్రాలను స్థాపించడంతో పాటు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మేథోసంపత్తి హక్కులు, సాంకేతిక బదలాయింపు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలోని విద్యాసంస్థలపై దృష్టిసారించనున్నారు. బూట్ క్యాంప్స్, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఫెయిర్స్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. క్లస్టర్ స్థాయి కాంక్లేవులు, పరిశ్రమ నిపుణులతో మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

విద్యార్థులు, అధ్యాపకుల్లో ఇన్నోవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కోసం శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషిచేయనున్నారు. వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం కోసం నోడల్ ఆఫీస్ గా ఏపీఎస్ఎస్ డీసీ వ్యవహరించనుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ ఎండీ, సీఈఓ జి.గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.రఘు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, సైయెంట్ సంస్థ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, ఏఐసీటీఈ వైస్ ఛైర్మన్, కేంద్ర విద్యాశాఖ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ అభయ్ జేరే, సైయెంట్ లిమిటెడ్ ప్రెసిడెంట్, కార్పొరేట్ ఫంక్షన్స్ హెడ్ డాక్టర్ పీఎన్ఎస్వీ నరసింహం, ఏఐసీటీఈ, కేంద్ర విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్ అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్ దీపన్ సాహూ, బీవీఆర్ స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సీఈఓ డాక్టర్ సుధాకర్ పి. ఏపీ విట్ వైస్ ఛాన్స లర్ డాక్టర్ ఎస్.వి కోటా రెడ్డి, సైయెంట్ లిమిటెడ్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్స్ సీనియర్ డైరెక్టర్ కృష్ణ మోహన్ దీవి తదితరులు పాల్గొన్నారు.

### సఖి సెంటర్‌ను సందర్శించిన

## ఐసీడీఎస్ పీడీ నాగమణి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 11:** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆవరణలోని సఖి సెంటర్ ను ఐసీడీఎస్ పీడీ నాగమణి బుధవారం సందర్శించారు. ఉమ్మడి జిల్లాలో ఇటీవల జరిగిన సంచలన సంఘటనల్లో రెండ్రోజుల జిల్లా పర్యటనకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ రానున్న సంగతి తెలిసిందే. ఆమె సఖి సెంటర్ ను కూడా సందర్శిస్తారు. అందుకని పీడీ నాగమణి, నోడల్ ఆఫీసర్ వనజాక్షి, డీసీపీఓ మంజునాథ్ సఖి సెంటర్ ను సందర్శించారు. మేనేజర్ శాంతామణి, సిబ్బందికి పాలు సూచనలు చేశారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



**పామిడి- సూర్య వాస్తవం, జూన్ 11:** గుంతకల్లు నియోజకవర్గం శాసనం సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి మండలం పెన్నప్పగుడి నుండి వంకరాజుకాలవ వరకు ఒక కోటి 98లక్షల రూపాయల తో బి టీ రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేయడం జరిగింది ఈసందర్బంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ బుధవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 175నియోజకవర్గాలలో అభివృధి పనులకు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని తెలిపారు, మన గుంతకల్లు నియోజకవర్గం దాదాపుగా 8కోట్ల 64 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అని ఈసందర్బంగా గుమ్మనూరు జయరాం తెలియజేశారు, ఈకార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## వైశ్య హాస్టల్ విద్యార్ధులకు ఉచిత భోజనం



**పామిడి -సూర్యవాస్తవం, జూన్ 11:** అనంతపురం నగరం లోని వైశ్య హాస్టల్ లో పేద వైశ్య విద్యార్ధులకు ఉచిత భోజన, వసతులు కల్పిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ ఉపాధ్యక్షులు తిరువిధుల జగదీష్ విజ్ఞప్తి చేశారు. వేడినీటి సరఫరా, డిజిటల్ లైబ్రరీ, సువిశాల అట స్థలం ఉన్నాయని అన్నారు. పామిడి ఆర్యవైశ్య సంఘం సభ్యులను ఉదద్దేశించి పైవిధంగా బుధవారం కోరారు. ఉద్యోగులకు, శిక్షణ సంస్థల్లో ఉన్నవారికి పెయింగ్ హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. అయన తో పాటు ఆ సంస్థ కోశాధికారి సత్యరంగయ్య, డిప్యూటీ వార్డెన్ మంజునాథ్ పాల్గొన్నారు. పామిడి సంఘం గౌరవ అధ్యక్షులు బి. వి. రత్నమయ్య, ఉపాధ్యక్షులు నల్లయ్యకార్యదర్శి శివ రంగయ్య పాల్గొన్నారు.

## వైసీపీని బలోపేతం చేస్తా : చంద్రశేఖర్

**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం), జూన్ 11:** హిందూపురం నియోజకవర్గం లో పార్టీ పట్ల యువకులను చైతన్యపరిచి వైయస్సార్ సి పి ని బలోపేతం చేస్తానని రాష్ట్ర వైయస్సార్ సిపియువజన విభాగం జాయింట్ సెక్రెటరీ ముదిరెడ్డిపల్లి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర వైయస్సార్ సిపి యువజన విభాగం జాయింట్ సెక్రెటరీగా తాజాగా నియమితులైన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ ఇటు పార్టీ బలోపేతానికి అటు ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేశానన్నారు. తాను చేసిన సేవలను గుర్తించి తనపై ఎంతో నమ్మకముతో వైయస్సార్ సిపి యువజన విభాగం జాయింట్ సెక్రెటరీగా నియమించడానికి ప్రత్యేక శ్రద్ధ కనపర్చినస్థానిక వైసిపి ఇన్చార్జ్ దీపిక గుడ్డం పల్లి వేణు రెడ్డి స్థానిక నాయకులకు పార్టీ అధిష్టాన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాయకులు కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## భూసార పరీక్షల ఆధారంతో ఎరువులు వాడాలి

**రాప్తాడు-సూర్య వాస్తవం జూన్ 11:** రైతులు తమ వ్యవసాయ భూములలో మట్టి పరీక్షలు చేయించుకున్న తర్వాతనే ఎరువులు వాడుకోవడం వలన మంచి ఫలితాలు ఉంటాయని కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ జి.శశికళ పేర్కొన్నారు. గురువారం రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం గ్రామం నందు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం మరియు రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ మొక్కజొన్న,వేరుసెనగ, కంది,బత్తాయి పంటలలో వచ్చే చీడ పీడలు వాటి సస్యరక్షణ నీటి యాజమాన్యం గురించి తెలియజేశారు. సేవలు, విత్తనాల లభ్యత,డ్రోన్ ద్వారా పిచికారి తదితర అంశాలను తెలియజేశారు. ప్రతి రైతు తమ పొలంలో మట్టి పరీక్షలు చేయించుకొని ఎరువుల వాడకం చేపట్టాలని తెలిపారు. వాటితో పాటు ప్రభుత్వ పథకాలపై రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రంజిత రాణి గొందిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సీనయ్య హెచ్ఈఓ శ్రీనివాసులు పి యం ఎఫ్ బి వై సిద్దేశ్వర్ ఏటీఎంఏ అనురాధ వీహెచ్ఏ పెర్సీ రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# కలెక్టర్ రైతు అయినవేళ..!

- ❖ ఏరువాక పౌర్ణమి రోజు వ్యవసాయ పనులు ప్రారంభం
- ❖ ఈ ఏడాది మంచి వర్షాలు రావాలి.. పంటలు బాగా పండాలి
- ❖ ప్రతి రైతుకి అండగా ఉంటాం..
- ❖ రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవి అందజేస్తాం
- ❖ నాగలితో దుక్కి దున్ని విత్తనం వేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 11 :** ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు పంటలను సాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని, ఈ ఏడాది మంచి వర్షాలు రావాలని, పంటలు బాగా పండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆకాంక్షించారు. బుధవారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కొర్రకోడు గ్రామం పరిధిలో "ఏరువాక పౌర్ణమి" సందర్భంగా వ్యవసాయ పొలంలో విత్తనం వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి జేష్ఠ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా వ్యవహరిస్తున్నారని, ఈ రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజ చేస్తారన్నారు. సంస్కృతిలో భాగంగా పూజ చేసి మంచి వర్షాలు రావాలని.. మంచి పంటలు పండాలని వ్యవసాయానికి వాడే పరికరాలను, పశువులను శుభ్రం చేసి పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, ప్రతి జిల్లాలోనూ ఖరీఫ్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వేరుశనగ, ఇతర విత్తనాల పంపిణీ మొదలైందని, జిల్లాకు కేటాయించిన విత్తన పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేశామని, 2025-26వ సంవత్సరానికి సంబంధించి లక్ష్యాన్ని తయారు చేసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పలు రకాల రైతుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 40 శాతం వర్షం అధికంగా వచ్చే అవకాశం ఉందని, ఈ సంవత్సరం సకాలంలో వర్షం రావాలని కోరుకుంటున్నామన్నారు.

గత ఏడాది కూడా 40 శాతం అధికంగా వర్షం కురవడం జరిగిందని, సకాలంలో కురవకపోయినా వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందన్నారు. ప్రతి రైతుకి ప్రభుత్వం నుంచి అండగా ఉంటామని, రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవి అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహంగాను రైతులకు మినీ కిట్స్ అందిస్తున్నామని, పలువురు రైతులకు రాగి, కంది మినీ కిట్స్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను, సాయిల్ హెల్త్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, కార్డు ఎన్జీవో నిర్మలారెడ్డి, ఏవో విజయ్ కుమార్, ఎంపీడీవో కుల్లాయి స్వామి, హౌసింగ్ ఏఈ అశోక్, ఏపీవో పోలేరయ్య, ఏవోలు బాల నాయక్, సోమశేఖర్, రాకేష్, ఆయా శాఖల అధికారులు, ఎంపిఈఓ, రైతులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధి వైపుకు అడుగులేస్తున్నాం


### అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్






**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 11:** ఒక ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని..మరో 10 నుంచి 15ఏళ్ల పాటు అధికారం మాదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో సుమారు రెండు కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. 80 ఫీట్ రోడ్డు మార్గంలో కోటి రూపాయల జడ్పీ నిధులతో అయ్యప్ప స్వామి ఆలయం వరకు నూతన రోడ్డు ప్రారంభోత్సవం, రుద్రంపేట పంచాయతీలోని సవేరా ఆసుపత్రి వద్ద 50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భైరవ నగర్ ఎక్స్ టెన్షన్ లో 50 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్ల ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదన్నారు. అడుగడుగునా విధ్వంసం సృష్టించారన్నారు. బటన్ నొక్కి సంక్షేమ అందిస్తున్నామని ప్రజలను మభ్య పెట్టారన్నారు. ఈ ఏడాది కాలంలోనే 36 వేల కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఒక అనంతపురం నగరంలోని ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించమని దగ్గుపాటి అన్నారు. ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందిస్తున్నామని..అలాగే 16ఎం.ఎల్.డి. వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తైందని..దాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 50కోట్ల రూపాయల మున్సిపల్ నిధులతో రోడ్డు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నగరంలో గత ఐదేళ్లలో పార్కులను అధ్వానంగా మార్చారని..వాటిని కూడా పూర్తిగా మార్చి వేస్తున్నామన్నారు. సూర్య ఘర్ పేరుతో సోలార్ పవర్ ఇంటింటికీ అందించే విధంగా అలాగే రైతులకు సోలార్ మోటర్లు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుంటున్నారన్నారు. ఇంకా నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నామని.. ఏపీని ప్రపంచ పటంలో రోల్ మోడల్ గా మారుస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

# మున్సిపల్ ఇంజనీర్‌కి ఘన సన్మానం





**ఆదోని - సూర్య వాస్తవం, జూన్ 11:** ఆదోని పట్టణంలోని స్థానిక మున్సిపల్ ఆఫీసు నందు మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ లోకేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, డిఈ గోపీనాథ్, డిఈ వెంకట చలపతి, డిఈ రామమూర్తి, ఏఈ జనార్ధన్, ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ బదిలీ అధికారికి ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదోని మున్సిపల్ లో 10 నెలలుగా నిస్వార్ధంగా, నిజాయితీగా, ఎంతో గొప్పగా సేవలు అందించిన మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ పట్టణ మున్సిపాలిటీ నుండి అనంతపురం జిల్లా గుంతకల్ మున్సిపాలిటీకి బదిలీ కావడంతో బుధవారం మున్సిపాలిటీ సిబ్బంది, పంప్ హౌస్ సిబ్బంది, ఫిట్టర్స్, సచివాలయ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, బార్పేట్ కౌన్సిలర్ ఇక్బాల్, 35 వార్డ్ అమరావతి కౌన్సిలర్ వెల్లాల. లలితమ్మ, బిజెపి సీనియర్ నాయకులు వెల్లాల. మధుసూదన్ శర్మ, డిఈ గోపీనాథ్ , డిఈ వెంకట చలపతి, డిఈ రామమూర్తి, ఏఈ జనార్ధన్, మున్సిపల్ కాంట్రాక్టర్స్, మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ అధికారికి శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతూ, జ్ఞాపికను అందజేశారు. గత 10 నెలలుగా ఆదోని మున్సిపాలిటీలో మున్సిపల్ ఇంజనీర్ గా ఇంతియాజ్ అలీ సేవలందిస్తూ ఉద్యోగులందరితో కలుపుగోలుగా ఉంటూ విధులు నిర్వహించిన మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ బదిలీపై వెళ్లడంతో తోటి ఉద్యోగులు ఇంజనీరింగ్ సిబ్బంది వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీని శాలువా పూలమాలతో సత్కరించారు. ఇంతకాలం తమతో పాటు ఉంటూ అన్ని విషయాలలో ఉద్యోగులకు ఇతర సిబ్బందికి సహాయకారిగా ఉంటూ మంచి మనసుతో అందరినీ దగ్గర తీసే మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ బదిలీపై వెళ్లడం కొద్దిగా బాధాకరమైనప్పటికీ ఉద్యోగులకు బదిలీలు తప్పవని ప్రస్తుతం వెళుతున్న స్థానంలో కూడా విధి నిర్వహణలో మంచి పేరును అదేవిధంగా తోటి ఉద్యోగులతో స్నేహ సంబంధాలు కలిగి మంచి అధికారిగా పేరు తెచ్చుకోవాలని కోరారు. ఆదోని మున్సిపాలిటీలో విధులు నిర్వహించిన కాలంలో తోట సిబ్బందిపై చూపిన ఆదరాభిమానాలు, అంకిత భావాన్ని గుర్తు చేసుకుంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బార్పేట్ కౌన్సిలర్ ఇక్బాల్, 35వ వార్డ్ కౌన్సిలర్ వెల్లాల. లలితమ్మ, బిజెపి సీనియర్ నాయకులు వెల్లాల. మధుసూదన్ శర్మ, మున్సిపల్ కాంట్రాక్టర్స్, మున్సిపల్ సిబ్బంది, పంప్ హౌస్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, మున్సిపల్ కాంట్రాక్టర్స్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# కొత్త మోటార్ల పరిశీలన



**హిందూపూర్ టౌన్ (సూర్య వాస్తవం) జూన్ 11:** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురం నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని గతంలో కరువు నిధులను ఉన్నత అధికారులతో మాట్లాడి మంజూరు చేయించారు నీటి సమస్య పరిష్కారం కోసం కొత్త మోటార్లను పైపులను వాలవులు ఇతరత్రా పరికరాలను మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక చోట్ల పైప్లైన్ వసతి లేక నీటి సరఫరా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఈ నిధుల ద్వారా వచ్చిన పైప్లైన్ ద్వారా ఆయా వార్డులలో పైప్ లైన్ వేయించి నీటి సరఫరా సక్రమంగా జరగడానికి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ దస్తగిరి, ఏఈ జనార్ధన్ ఫీట్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత.. రక్షణ ధ్యేయంగా పని చేస్తాం

## - ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు





**ఆదోని - సూర్య వాస్తవం, జూన్ 11:** ప్రజల భద్రత,రక్షణ ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు ఆదోని ట్రాఫిక్ సిఐ గంటా సుబ్బారావు . బుధవారం నాడు డీఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని పట్టణంలోని స్థానిక భీమాస్ సర్కిల్ లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నగరంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని, వాహనానికి సంబంధించిన అన్ని పేపర్స్ ఉండాలని, హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని, మైనర్లు వాహనం నడిపితే వారి తల్లితండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, మద్యం సేవించి వాహనం నడిపితే మోటారు వాహన చట్టం కింద జైలు శిక్ష, జరిమానాలు తప్పవని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్






**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 11:** యోగాపై అందరికీ అవగాహన కల్పించేలా యోగాసానాలు వేశారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే అందరితో కలిసి యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం యోగా ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈనెల 21న విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోదీ వస్తున్నారని 3లక్షల మందితో యోగా చేసి ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసేలా చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆర్డీటీలో కూడా ఈనెల 21న 5వేల మందితో యోగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటి చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# అనంతపురం చేరుకున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ



అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 11: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ బుధవారం రాత్రి అనంతపురం చేరుకున్నారు. ఆర్. అండ్. బీ అతిథి గృహానికి చేరుకున్న ఆమెను ఐసీడీఎస్ పీడీ నాగమణి, నోడల్ ఆఫీసర్ వనజాక్షి, అనంతపురం అర్బన్ సీడీపీఓ అనూరాధ, రూరల్ సీడీపీఓ ఉమాశంకరమ్మ, డీజీపీఓ మంజునాథ్, సఖి మేనేజర్ శాంతామణి, డీవీసీ లీగల్ కౌన్సిలర్ నర్మద, ఐసీడీఎస్ అర్బన్ సూపర్ వైజర్ హేమలత మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు. గురువారం ఉదయం ఆమె అనంతపురం సర్వజనాస్పత్రి సహా సఖి సెంటర్ ను సందర్శిస్తారు. పోక్సో బాధితులను పరామర్శిస్తారు. హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని కుటుంబాన్ని రాయపాటి శైలజ పరామర్శిస్తారు.

# అభివృద్ధి ఓ బాధ్యత.. పట్టుదలతో నిర్వర్తిస్తాం

## రాయదుర్గం ప్రజలకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా



**రాయదుర్గం - సూర్యవాస్తవం, జూన్ 11:** “భారీ మెజార్టీతో కొండంత బలానిచ్చారు. ప్రజల ఆశీస్సులతో.రాయదుర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చాలన్నది నా సంకల్పం. అవరోధాలను దాటుకొంటూ తొలి ఏడాది అభివృద్ధి పట్టాలెక్కించాము. నాలుగేళ్లలో కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకొంటామని రాయదుర్గం ప్రజలకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. తన తొలి యేడాది పాలనపై రాయదుర్గంలోని స్వగృహంలో ఎమ్మెల్యే బుధవారం విలేఖర్లతో మాట్లాడారు. వైకాపా పాలనలో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి ప్రారంభించామని వివరించారు. పాత పనులను త్వరగా పూర్తి చేయించుకోవడం, కొత్త పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. గత టిడిపి పాలనలో రూ.24 కోట్లతో చేపట్టిన గౌనబావి బాలికల రెసిడెన్షియల్ పాఠశాల భవనం ముఖ్యమంత్రి ఆమోదంతో పూర్తి చేస్తున్నామన్నారు. రైతన్నలకు యే ఇబ్బంది వచ్చినా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. గత ఖరీఫ్, రబీలో పండించిన పంట ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్ లో ధర భారీగా పడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను యేర్పాటు చేయించి కనీస మద్దతు ధరపై ధాన్యం, కంది, జొన్న కొనుగోలు చేసిందన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి వెంటనే నష్టంపై అంచనాలు రూపొందింపచేసి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. రూ.35కోట్లతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. 30శాతం పనులు చేసినా వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన జీడిపల్లి - బిటిపి పథకాన్ని పునః ప్రారంభిస్తున్నామని. భైరవానితిప్ప ప్రాజెక్టు కు క్రిష్ణ జలాలు తీసుకురావాలన్నది తన లక్ష్యమని వివరించారు. రాయదుర్గం రూరల్ మండలం పరిధిలో పదివేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం తో ఆవులదట్ల బ్రాంచ్ కాలువ నిర్మాణం ఆర్థిక శాఖ పరిశీలనలో ఉందన్నారు. మాల్యం బ్రాంచ్ కాలువ ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వటానికి కాలువ పనులు ఇదివరకే ప్రారంభించామన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించటం జరుగుతోందన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా 67చెరువులకు నీరందించటానికి మరో డిపిఆర్ రూపొందిస్తున్నామన్నారు. నేమకల్లు - ఉంతకల్లు మధ్య రిజర్వాయర్ నిర్మాణానికి పనులు ప్రారంభించటానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. సాంకేతిక సమస్యతో ఆగిన కలేకుర్తి బ్రిడ్జి నిర్మాణం త్వరలో మళ్ళీ ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించటానికి జల్ జీవన్ పథకం కింద త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అధ్వనంగా మారిన రహదారుల నిర్మాణానికి రూ.19.31కోట్లతో తారు రోడ్లు మంజూరు చేశామన్నారు.

పల్లె పండుగా పేరుతో రూ.16కోట్లతో పాటు ప్రజా అవసరాల కోసం గ్రామాల్లో సీ సీ రహదారులకు రూ.25కోట్లతో పనులు చేపట్టామన్నారు. రాయదుర్గం పట్టణాన్ని అందమైన పట్టణంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రిని రూ.50కోట్లు మంజూరుకు విన్నవించామన్నారు. తొలి విడతలో రూ.3కోట్లు మంజూరు చేశారని దశల వారీగా పట్టణాన్ని ఓ అందమైన సుందర పట్టణంగా మార్చుతామన్నారు. పట్టణంలో ఆగిపోయిన రైల్వే బ్రిడ్జి ల పూర్తికి అవసరమైన రూ.125కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించడం కష్టంగా ఉన్నందున కేంద్రం నుండే పనులు చేయించేలా ప్రయత్నం చేశామన్నారు. డిజైన్ లో అవసరమైన మార్పులుచేసి పూర్తి చేయటానికి కేంద్రం అంగీకరించిందిన్నారు. ఈ పనులు కూడా త్వరలో పునః ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ విధంగా అనేక ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అనుమతులు సాదించుకొంటూ పోతున్నామని వివరించారు. రాబోయే నాలుగేళ్లలో అనేక పనులు చేయాల్సి ఉందని వాటి కోసం నిత్యం ప్రయత్నాలు చేస్తూ ఉంటామన్నారు. కేవలం ఓ సారి గుర్తుచేసి వదిలేస్తే పనులు జరగవని పలుమార్లు అసంబంధిత మంత్రులు అధికారులతో కలసి చేర్చించ్చాల్సి ఉంటుందని వివరించారు.

### వైకాపా నేతల పైశాచిక ఆనందం

అమరావతి ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని కాలవ గుర్తు చేశారు. వైకాపా పాలనలో అరాచకాలను, అకృత్యాలను ఎదిరించి ఐదేళ్లు పట్టుదలగా పోరాడి రాజధానిని కాపాడుకొన్నారని మెచ్చుకొన్నారు. అలాంటి వీరమాతలను ఉద్దేశించి సభ్య సమాజంలో చెప్పుకోలేని విధంగా వారిని కించపరుస్తూ మాట్లాడటం, వారిని ఆపార్టీ నేత సమర్థించడం సిగ్గుచేటన్నారు. ఒకరు బాధ పడుతుంటే చూస్తూ ఆనందిస్తున్నారంటే వారి మానసిక పరిస్థితి సరిగలేదని అర్థమవుతోందన్నారు. ఒకరి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ మాట్లాడటం నేరపూరిత, కుట్ర పూరితమైన చర్యలుగా అభివర్ణించారు. మహిళలను నీచంగా మాట్లాడిన సాక్షి మీడియా జర్నలిస్టు, అనలిస్ట్ లపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల పునః ప్రారంభంతో ప్రభుత్వ పాఠశాలలు , వసతి గృహాల్లో చదువుకుంటున్న పేద పిల్లలకు సన్న బియ్యం సరఫరా చేసి నాణ్యమైన భోజనం అందిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం లో పిల్లలకోసం సన్న బియ్యం సరఫరా చేయటం పట్ల కాలవ హర్షం వ్యక్తం చేశారు.

# యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**చెన్నూరు-సూర్య వాస్తవం, జూన్ 11:** ఖరీఫ్ లో సాగు చేసి పంటలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రత్నకుమార్ రైతులను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం వికసిత కృషి విజ్ఞాన అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బయనపల్లి, రామణపల్లి గ్రామాల నందు రైతులను సమావేశపరచి వారికి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రత్నాకుమార్ ఖరీఫ్ పంట కాలం ముందు రైతులు సాగు చేసే పంటలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా 700 జిల్లాలలో రెండువేల కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతో నూతన సాంకేతిక ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా వరి లో మేలైన రకాలు యాజమాన్య పద్ధతులు, అలాగే వేరుశనగ లో రకాలు పోషక యాజమాన్య%శీ%, సూక్ష్మ నీటి ద్వారా సాగులో సాంకేతికత కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆయన రైతులకు సవివరంగా తెలియజేయడం జరిగింది. సమన్వయకర్త డాక్టర్ ఏ. వీరయ్య మాట్లాడుతూ , భూసార పరీక్షల ప్రాముఖ్యత వాటినీ అనుసరించాల్సిన విధానం గురించి ఎరువుల వాడకంలో యాజమాన్యం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వరిలో పొటాషియం వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి, కాంప్లెక్స్ ఎరువుల వాడకం పై ఆయన రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా , పురుగు మందులు, పంటలలో వచ్చే తెగుళ్ల గురించి వాటినిఏవిధంగా అధిగమించవచ్చునో తెలియజేశారు.

డాక్టర్ అంకయ్య మాట్లాడుతూ, రైతులు అధిక రాబడి వచ్చేలా పెట్టుబడి తగ్గించేలా చిన్న పాటి మెలుకువలు, నేల సమతుల్యతను పెంచేలా పచ్చిరొట్ట పైర్లు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువుల గురించి తెలియజేశారు. డా..వెంకట సుబ్బయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ, చీనీ, నిమ్మ లో మొక్కల ఎంపిక నుండి కాయ కోత దాకా మేలైన యాజమాన్య పద్ధతుల తో పాటు చిన్నపాటి జాగ్రత్తలను పాటించాలని తెలిపారు, తమలపాకు తోటల గురించి కూరగాయల సాగు ఏ విధంగా చేయాలి వాటి విధి విధానాల గురించి వివరించారు. డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి శాస్త్రవేత్త మాట్లాడుతూ, పశుగ్రాసాల పెంపకం గురించి, పోషక యాజమాన్యం గురించి, గొర్రెల, మేకల పెంపకం గురించి, వ్యాధుల వాటిల్లో వ్యాధులు, వాడవలసిన మందులు పాటించవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అలాగే కోళ్లల్లో వ్యాక్సినేషన్ షెడ్యూల్ గురించి పశు విభాగానికి సంబంధించిన జాతీయ పథకాల గురించి టీకాల గురించి లింగ నిర్ధారిత వీర్య పథకం గురించి రైతులకు తెలియజేశారు.

డా . కే సాయి మహేశ్వరి, శాస్త్రవేత్త మాట్లాడుతూ, వరి, నువ్వులు వంటి పంటలలో కలుపు యజమాన్యం గురించి వివరించారు. శ్రీదేవి మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి మాట్లాడుతూ, ప్రస్తుత వ్యవసాయ రంగంలో ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, రైతు నమోదు, కిసాన్ డ్రోన్ వంటి పథకాల గురించి వివరిస్తూ వాటికి కావలసిన సాంకేతిక విషయాల గురించి రైతులకు తెలియజేశారు. బయనపల్లి సర్పంచ్ తుంగ చంద్ర శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, శాస్త్రవేత్తల సలహాలతో రైతులు అధిక రాబడి వచ్చేలా ముందుకు సాగాలని, ఏవైనా సమస్యలు ఉంటే రైతులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వారికి సరైన సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ అధికారులు సాయి, సునీల్, ఆత్మ బిటిఏం రాంకుమార్ భారీగా రైతులు పాల్గొనడం జరిగింది.

# ఆర్డీటీ సంస్థను రక్షించుకుందాం




**గుత్తి-సూర్య వాస్తవం, జూన్ 11:** గుత్తి పట్టణంలో ఆర్డిటి సంస్థ ను యధావిధిగా కొనసాగించాలని కో రుతూ గుత్తి పట్ట ణం బండల రా మాంజనే యులు మరియు మిద్దె ఓబులేసు ఆధ్వర్యంలో గుత్తి మం డలంలోని 26 గ్రామాల ప్రజలు ఆ ర్డిటి సభ్యులు ప్రజా సంఘాల నా యకులు ఆర్ యం బి బంగ్లా నుం డి రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా గాంధీ చౌకి మీదుగా ఎమ్మార్వో ఆ ఫీస్ కి ర్యాలీ గా చేయడం జరి గింది ఈ కార్య క్రమానికి వచ్చిన ఆర్డిటి సభ్యులు ద్వారా ఎమ్మా ర్వో కి వినతి పత్రం ఇవ్వడం జ రిగింది. సేవ్ ఆర్డిటి సేవ్ అనంత పురం జిల్లా అని నినాదాలతో నిరసన చేపట్టారు ఈ కార్యక్ర మంలో వ్యక్తులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ పేదవారి కోసం ఇల్లు కట్టించింది స్కూల్ పిల్లల కోసం పాఠశాల నిర్మించింది ఆర్డిటి సంస్థ కులం గాని మతం కాని చూడలే దు పేదరికం ఎక్కడుంటే అక్కడ సేవలు చేసింది పేదల కోసం భూ ముల సదరు చేయించిది మరి యు హాస్పిటల్లో ఒక రోజుకి మూ డు వేల మందికి సేవ లందిస్తుంది తొమ్మిది వేల కోట్లు ఖర్చుపెట్టి పే ద విద్యార్థుల కోసం విద్యకు ఖ ర్చు చేస్తుంది ఇలాగ అనేక సౌక ర్యాలను కల్పించిన ఆర్టీసీని సం స్థను రక్షించు కుంటాం అనంత జిల్లాను కాపా డు కుంటాం అని నినాదాల తో జిల్లా లోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం నిధులు రాకుండా అడ్డుకోవడం బాధాకరమని వెంట నే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయా న్ని మార్చుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున దీక్షలు నిరసనలు చేస్తా మని డిమాండ్ చేసారు ఈ కార్య క్రమంలో బండల రామాంజనే యులు మిద్దె ఓబులేష్ గద్దల నా గభూష ణం రామదాసు,ఆంజన ప్రసాద్ ఎస్ఎఫ్ఎ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్ గద్దల మోహన బాబు ఆదినారాయణ, సలీమ్, మల్లికార్జున అడవిరాముడు,జ యరాముడు,వినోద్, సుధాకర్,రంగయ్య శివ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.